క్లుప్తంగా

'బండి'ని కలిసిన రవీందర్‌రెడ్డి



బోయినపల్లి: బీజేపీ జాతీయ ప్రధానకార్యదర్శి బండి సంజయ్‌ను ఆదివారం బీజేపీ మండల అధ్యక్షుడు గుడి రవీందర్‌రెడ్డి కరీంనగర్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సంజయ్‌ను రవీందర్‌రెడ్డి శాలువాతో సన్మానించారు.

క్రీడలపై ఆసక్తి చూపాలి



కిట్లు పంపిణీ చేస్తున్న హన్మండ్లు

గంభీరావుపేట: విద్యార్థులు, యువకులు క్రీడలపై ఆసక్తి చూపాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శహన్మండ్లు అన్నారు గంభీరావుపేట మండలం రాజుపేటలో ఆదివారం చిన్నారులకు క్రికెట్, వాలీబాల్ కిట్లు పంపిణీ చేశారు. క్రీడలపై ఆసక్తి కలిగేలా వారికి కిట్లు అందించామని వీటిని సద్వినియోగం చేసుకోవాలని హన్మండ్లు కోరారు. చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని, క్రీడలు శారీరక, మానసిక వికాసానికి దోహద పడతాయన్నారు. యూత్ నాయకులు మహేశ్,భరత్, రాజేశ్‌పాల్గొన్నారు.

పద్మశాలీ ఆత్మగౌరవ సభ పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

గంభీరావుపేట: ఈనెల 13న నిర్వహించే చలో కోరుట్ల, పద్మశాలీల ఆత్మగౌరవ సభకు పోస్టర్లను గంభీరావుపేట మండలకేంద్రంలో ఆదివారం ఆవిష్కరించారు. సంఘం మండల అధ్యక్షుడు మేరుగు నాగభూషణం, నాయకులు బాబూరావు, బాలకృష్ణ, దేవేందర్, గణేశ్, అంజయ్య, దేవయ్య, దేవసాని దేవయ్య, రాజు, సత్యం, లక్ష్మీనారాయణ, విక్కి పాల్గొన్నారు.

రైతులను ఆదుకోవాలి

సిరిసిల్లటౌన్: రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాలతో పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని భారత్ కిసాన్ సంఘ్ జిల్లా అధ్యక్షుడు పులి లక్ష్మీపతిగౌడ్ కోరారు. సిరిసిల్లలో ఆదివారం నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో మాట్లాడారు. రూ.20 వేలకు ఎక్కువగా నష్టపోయిన రైతులకు నష్టాన్ని బట్టి పరిహారం అందించాలని కోరారు. రాజకీయ లబ్ధి కోసం రాష్ట్రంలో పీఎం ఫసల్ బీమా అమలు చేయడం లేదని విమర్శించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, నాయకులు వెంకటేశ్వర్లు, పరుశురాములు పాల్గొన్నారు.

వాహన తనిఖీలు

వేములవాడరూరల్: మండలంలోని వట్టెంల గ్రామంలో ఆదివారం పోలీసులు వాహన తనిఖీలు చే పట్టారు. రూరల్ ఎస్సై మారుతి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ తనిఖీల్లో వాహన ధృవీకరణ పత్రాలు, లైసెన్స్, హెల్మెట్ లేని వాహనాలకు జరిమానా విధించారు. బ్రీత్ ఎనలైజర్‌తో డ్రంకెన్‌డ్రైవ్ పరీక్షలు నిర్వహించి కేసులు నమోదు చేశారు.

కాలువ పనులు పూర్తయ్యేదెన్నడో?

- అసంపూర్తి పనులతో మురికి కూపాన్ని తలపిస్తున్న కాలువ
- కాలువ నిండి కోసుకుపోతున్న పంట పొలాలు, రోడ్లు
- పట్టించుకోని అధికారులు, ప్రజా ప్రతినిధులు
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు



వరదనీరు చేరి మురికి కూపాన్ని తలపిస్తున్న కాలువ

రుద్రంగి: సూరమ్మ చెరువును ఎల్లంపెల్లి నీటితో నింపేందుకు రుద్రంగి మండలంలో తీసిన ఎల్లంపెల్లి ఎత్తిపోతల పథకం కాలువ పనులు మధ్యలోనే వదిలేయడంతో రుద్రంగి గ్రామస్తులు అసంపూర్తిగా మిగిలిన కాలువతో తీవ్ర ఇబ్బంది లు పడుతున్నారు. కాలువ పూర్తి కాకపోవడంతో గతేడాది నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు వరదనీరు కాలువలో నిండి ఎక్కువై చుట్టు పక్క పంట పొలాలలతో పాటు ఇళ్లలోకి చేరుతోందని, రోడ్లు ధ్వంసమవుతున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులకు, ప్రజా ప్రతినిధులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదన్నా రు. తాత్కాలిక మరమ్మతులతోనే సరిపెడుతున్నారన్నారు. కాలువ పనులు పూర్తిచేసి ఇబ్బందులు తొలగించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

లోపిస్తున్న పారిశుధ్యం..

అసంపూర్తిగా నిలిపిన కాలువ గ్రామంలోని కాలనీల గుండా వెళ్తుండడంతో కాలువలో వర్షపు



రామకిష్టాపూర్ కాలనీలో కాలువపై కోసుకు పోయిన దారి

నీరు నిలిచి నీరు బయటికి వెళ్లేదారిలేక నెలల తరబడిగా అక్కడే నిలుస్తుండడంతో మురికి కూపంలా తయారై దుర్వాసన వస్తోందని ఈగలు, దోమలు అధికమై రోగాలపాలవుతున్నామని గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారు.

ప్రమాదకరంగా కాలువ..

పూర్తి కాని కాలువలో పెద్దఎత్తున నీరు నిలిచి మురికి బావులను తలపిస్తున్నాయని, కాలువ ఇళ్ల మధ్యలోనే ఉండడంతో చిన్నపిల్లలు ఆడుకునేందుకు వెళ్లి ప్రమాదవశాత్తు కాలువలో పడే ప్రమాదముందని ఎలాంటి అవాంచనీయ ఘటనలు చోటుచేసుకోకముందే కాలువను పూర్తిచేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

భరించలేని వాసన



కాలువలో నిలిచిన నీరు బయటికి వెళ్లేదారిలేక అందులో పేరుకుపోయిన చెత్తా చెదారం కుళ్లిపోయి భరించలేని వాసన వస్తోంది. మురుగునీటిపై ఈగలు, దోమలుచేరి రోగాలపాలవుతున్నాం. కాలువ పనులు త్వరగా పూర్తి చేయాలి.

– గసికంటి గంగారెడ్డి, రామకిష్టాపూర్, కాలనీ వాసుడు, రుద్రంగి.

ఇళ్లలోకి నీరు వస్తుంది



గతేడాది నుంచి భారీగా కురుస్తున్న వర్షాలకు కాలువ నిండి వరదనీరు ఇళ్లలోకి వస్తోంది. పంట పొలాలు, రోడ్లు వరదనీటికి కోసుకుపోతున్నాయి. కాలువ పూర్తయితే నీరు కాలువల నుంచి చెరువులకు వెళ్లి ఎలాంటి సమస్య తలెత్తదు. కాలవ పనులు త్వరగా పూర్తిచేయాలి.

– దుంపెట నర్సవ్వ, మహిళ, రుద్రంగి.

నోటీసులందించాం



కాలువ పనులు పూర్తిచేయాలని టెండర్ పొందిన కాంట్రాక్టర్‌కు నోటీసులు ఇచ్చాం. త్వరలోనే పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటాం. గ్రామస్తులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటాం.

– సంతు ప్రకాష్‌రావు, ఈఈ, శ్రీపాద ఎల్లంపల్లి.

జయశంకర్ సార్‌కు నివాళి



ఎల్లారెడ్డిపేటలో జయశంకర్‌కు నివాళి అర్పిస్తున్న నాయకులు



నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ మాధవి



17వ పోలీస్ బెటాలియన్ అధికారుల నివాళి



ఢిల్లీలో నివాళులర్పిస్తున్న ఆకునూరి శంకరయ్య

సిరిసిల్లకల్చరల్/సిరిసిల్లఅర్బన్/వేములవాడ/వేములవాడరూరల్/వేములవాడఅర్బన్/చందుర్తి/ఎల్లారెడ్డిపేట/బోయినపల్లి/రుద్రంగి/వీర్నపల్లి/కోనరావుపేట/తంగళ్లపల్లి/గంభీరావుపేట/ఇల్లంతకుంట: సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గాల్లో ఆదివారం ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వకారాలయాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు ఆయన చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎల్లారెడ్డిపేటలో శ్రీ గాయత్రి స్వర్ణకారుల సంఘం సభ్యులు, సిరిసిల్ల మున్సిపల్ పరిధి సర్దాపూర్‌లోని 17వ పోలీస్ బెటాలియన్‌లో బెటాలియన్ ఇన్‌చార్జి కమాండెంట్ శ్రీనివాస రావు ఆధ్వర్యంలో, వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో, బోయినపల్లి ఎంపీడీఓ కార్యాలయంలో, రుద్రంగి ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ గంగం స్వరూపారాని అధ్యక్షతన, వీర్నపల్లి మండల పరిషత్, తహసీల్దార్ కార్యాలయాల్లో , వేములవాడ రూరల్ మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ బండ మల్లేశం అధ్యక్షతన, వేములవాడ మండలం అగ్రహారం శ్రీ రాజరాజేశ్వర ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ప్రిన్సిపాల్ బి. రాజగోపాల్ ఆధ్వర్యంలో, కోనరావుపేట మండలకేంద్రంలో విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు, తంగళ్లపల్లి మండలంలో ఎంపీపీ పడిగెల మానస, గంభీరావుపేటలో ఎంపీపీ వంగ కరుణ, చందుర్తిలో ఎంపీపీ బైరగోని లావణ్య, ఇల్లంతకుంటలో జెడ్పీ వైస్‌చైర్మన్ సిద్దం వేణు ఆధ్వర్యంలో అధికారులు, ప్రజాప్రతినిధులు నివాళులర్పించి తెలంగాణ రాష్ట్ర సాధనలో జయశంకర్ సార్ సేవలను కొనియాడారు. సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళిళి అర్పించారు. దేశ రాజధాని ఢిల్లీలో జిల్లా నుంచి గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఆకునూరి శంకరయ్య సార్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు బడుగు లింగయ్య యాదవ్, రాష్ట్ర రెసి డెన్షియల్ కమిషనర్ ఢిల్లీ గౌరవ్ ఉప్పల్, వివిధ ప్రాంతాల నుంచి హాజరైన గ్రంథాలయ సంస్థల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

మునుగుతున్న దారులు

- ప్రతీ వర్షాకాలం ఇదే తంతు
- ఐదు రూట్లలో నిలిచిన రాకపోకలు
- పట్టించుకోని అధికారులు



నారాయణపూర్: పొంగుతున్న పెద్దమ్మ ఒర్రెవాగు



అక్కపల్లి వద్ద వరద నీటితో మునిగిన రహదారి

ఎల్లారెడ్డిపేట: మారుమూల అటవీ ప్రాంతాల ప్రజలకు మెరుగైన రవాణ సౌకర్యం కల్పించడానికి ప్రభుత్వం వంతెన నిర్మాణాలకు నిధులు మంజూరు చేసింది. ఆ నిధులతో పనులు చేపట్టాల్సిన అధికారులు నిర్లక్ష్యం వహిస్తుండడంతో పనులు ముందుకు సాగడం లేదు. ఫలితంగా వర్షాకాలంలో కల్వర్టులపై ప్రయాణం నరకప్రాయంగా మారింది. ఎల్లారెడ్డిపేట మండలంలోని ఐదు రూట్లలో వాగులు పొంగి వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. ఎల్లారెడ్డిపేట నుంచి అక్కపల్లి దారిలో లేత మామిండ్లవాగు,పదిర–రామలక్ష్మణులపల్లి మధ్యలో మానేరు వాగు, నారాయణపూర్ బండలింగంపల్లి మధ్య పెద్దమ్మ ఒర్రె వాగు, రాచర్లగుండారం, తిమ్మాపూర్ గ్రామాల మధ్య వాగు నేలకు అనుకొని ఉన్న కల్వర్టుల పైనుంచి వరద నీరు ప్రవహిస్తోంది. ఫలితంగా మునుగుతున్న దారులపై నుంచి వాహనాలు వెళ్లడం ఇబ్బందిగా మారడంతో మోకాళ్ల పైలోతు నీళ్లలో నుంచి కాలినడకన వాగులు దాటాల్సి వస్తోంది.

ఐదు కల్వర్టులకు ప్రతిపాదనలు..

ఎల్లారెడ్డిపేట మండలం అల్మాస్‌పూర్, అక్కపల్లి, పదిర, రామలక్ష్మణులపల్లి, బండలింగంపల్లి, తిమ్మాపూర్, గుండారం గ్రామశివారుల్లోని ఐదు కల్వర్టులపై వంతెనల నిర్మాణాలకు ప్రభుత్వానికి అధికారులు ప్రతిపాదనలు పంపించారు. కానీ ప్రతి వర్షాకాలంలో ప్రతిపాదనలతో అధికారులు చేతులు దులుపుకుంటున్నారు. ఎల్లారెడ్డిపేట శివారులోని తిమ్మాసికుంటకు గండిపడి రోడ్డు కొట్టుకుపోగా అధికారులు పరిశీలించి వెళ్లారు తప్ప నిధుల జాడలేదు. ఫలితంగా ఈ రహదారి కోతకు గురై రాకపోకలు నిలిచిపోయాయి. ప్రజలు ఇబ్బందులు పడుతూనే ఉన్నారు.

వర్షం పడితే రాకపోకలు బంద్..

ఎల్లారెడ్డిపేట మండలంలోని పలు గ్రామాలకు వర్షం పడితే లోలెవల్ కల్వర్టులతో ఈ దారుల గుండా ఉన్న ఐదు కల్వర్టులు నీటితో పొంగి పొర్లుతాయి. ఇటీవల కురిసిన వర్షంతో కల్వర్టుల పైనుంచి వరద నీరు ప్రవహిస్తుండడంతో రాకపోకలు నిలిపివేశారు. నీటి ప్రవాహం పెరుగుతుండడంతో ఒక్కోసారి వారం రోజుల వరకు రాకపోకలు నిలిచిపోతాయి. 15తండాలు, 25గ్రామాలకు రాకపోకలు లేక వారుపడుతున్న బాధలు వర్ణనాతీతం. ముఖ్యంగా లేత మామిండ్ల వాగు,పెద్దమ్మ ఒర్రె,మానేరువాగు ఈ ప్రాంత ప్రజలకు ప్రతి వర్షాకాలంలో సమస్యగా మారుతోంది. దీంతోపాటు అక్కపల్లి శివారులోని లేతమామిండ్ల వాగు పొంగిపొర్లడంతో కోనరావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి మండలాలకు సంబంధాలు తెగిపోతాయి. ఇప్పటికైనా మంత్రి కేటీఆర్ ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించి అధికారులకు ఆదేశాలు జారీచేసి వంతెనల నిర్మాణాలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు నిధులు మంజూరు చేసి ఇబ్బందులు తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

వర్షం పడితే అంతే..



వర్షం పడితేవాగులు, కల్వర్టులు పొంగి ఇతర మండలాలకు వెళ్లాలంటే ఇబ్బందులు పడుతున్నాం. కల్వర్టులపై నుంచి బైక్‌లు, ఆటోలతో వెళ్లాలంటే భయంగా ఉంది. నారాయణపూర్ పెద్దమ్మ ఒర్రెవాగు పొంగడంతో వాగుదాటడం కష్టంగా ఉంది. అధికారులు కల్వర్టుల నిర్మాణాలను త్వరగా పూర్తిచేయాలి.

– గొరిటికార్ జితేందర్,బండలింగంపల్లి

వాహనాలు వెళ్లడం కష్టమే



వర్షాకాలంలో కల్వర్టుల పైనుంచి వాహనాలు వెళ్లడం ఇబ్బందిగా మారుతోంది. అక్కపల్లి శివారులో లేతమామిండ్ల వాగు పొంగడంతో ఆటోలు వెళ్లడం లేదు. వాగువరకు వెళ్లి ప్రయాణికులను దింపేస్తున్నాం. దీంతో ప్రయాణికులు వాగుదాటలేక నీటి ప్రవాహం పెరగడంతో ఇళ్లకే తిరిగి వస్తున్నారు.

– దానియాల్, ఆటో డ్రైవర్,ఎల్లారెడ్డిపేట

ప్రతిపాదనలు పంపించాం

ఎల్లారెడ్డిపేట మండంలోని ఐదు కల్వర్టులకు ప్రతిపాదనలు చేసి ప్రభుత్వానికి పంపించాం ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు కాగానే పనులు చేపడతాం. ప్రతీ వర్షకాలంలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. శాశ్వతంగా వంతెన నిర్మాణాలు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటాం.

– కిరణ్, ఆర్‌అండ్‌బీ ఏఈ



స్తూపం వద్ద కాంగ్రెస్ నాయకుల నివాళి



సిరిసిల్లలో గద్దర్ చిత్రపటం వద్ద నాయకుల నివాళి

గద్దర్ మృతికి నివాళి

సిరిసిల్లఅర్బన్/వేములవాడ/ముస్తాబాద్: ప్రజాగాయకుడు గద్దర్ మృతితో సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గాల్లో ఆదివారం గద్దర్ ఆత్మకు శాంతి చేకూరాలని నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిరిసిల్ల పట్టణంలో స్థానిక అంబేడ్కర్ విగ్రహం వద్ద వెలుగు ఎంప్లాయిస్ సొసైటీ ఆధ్వర్యంలో వెలుగు సొసైటీ అధ్యక్షుడు కరికె నరేందర్, దళిత సంఘాల నాయకులు నివాళులర్పించారు. గద్దర్ మరణవార్త తెలుసుకున్న జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఆది శ్రీనివాస్ హైదరాబాద్‌కు చేరుకుని ఆయన పార్థివ దేహానికి నివాళులర్పించారు. వేములవాడలో కాంగ్రెస్ నాయకులు అమరవీరుల స్తూపం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ముస్తాబాద్ అంబేడ్కర్ సంఘం మండల అధ్యక్షుడు కాంపెల్లి శ్రీనివాస్ గద్దర్ మృతికి సంతాపం తెలిపి నివాళి అర్పించారు.

ఎమ్మెల్యే రసమయి చిత్రపటానికి క్షీరాభిషేకం



క్షీరాభిషేకం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

ఇల్లంతకుంట: మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ చిత్రపటానికి బీఆర్‌ఎస్ నాయకులు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా జెడ్పీ వైస్‌చైర్మన్ సిద్దం వేణు, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి మాట్లాడుతూ.. మానకొండూర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌కు వస్తున్న ప్రజాధరణను చూసి ఓర్వలేకనే కాంగ్రెస్ నాయకులు విషప్రచారం చేస్తున్నారన్నారు. సోమారంపేట సర్పంచ్ వద్దే ఆనందరెడ్డి మూడేళ్ల క్రితం ఆత్మహత్య చేసుకుంటే కాంగ్రెస్ ఇప్పుడు శవ రాజకీయం చేస్తోందన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ సంజీవ్, పీఏసీఎస్ చైర్మన్ తిరుపతిరెడ్డి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు చల్ల నారాయణ, సెస్ డైరెక్టర్ రవీందర్‌రెడ్డి, పీఏసీఎస్ వైస్‌చైర్మన్ తిరుపతి, సర్పంచ్ భాగ్యలక్ష్మి, ఎంపీటీసీ ఒగ్గు నర్సయ్యయాదవ్, నాయకులు తదితరులున్నారు.

స్నేహితుడి కుటుంబానికి ఆర్థికసాయం



ఆర్థికసాయం అందిస్తున్న పూర్వవిద్యార్థులు

ముస్తాబాద్: తమతోపాటు కలిసి చదివిన స్నేహితుడు అర్థాంతరంగా కన్నుమూయడంతో ఏ దిక్కులేని ఆ కుటుంబానికి పూర్వవిద్యార్థులు అండగా నిలిచారు. ముస్తాబాద్ మండలం ఆవునూర్ జెడ్పీపాఠశాలకు చెందిన 2000 ఎస్సెస్సీ బ్యాచ్ పూర్వవిద్యార్థులు తమ చిన్నానాటి మిత్రుడు షరీఫ్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. దీంతో ఆ కుటుంబం పెద్దదిక్కును కోల్పోయి ఆర్థిక సమస్యలు తలెత్తడంతో వారి దీనస్థితిని తెలుసుకున్న పూర్వవిద్యార్థులు తమ స్నేహితుడి కుటుంబానికి అండగా నిలవాలని నిశ్చయించుకున్నారు.ఈ సందర్భంగా మిత్రుడి భార్య ఆజ్మీర బేగంకు స్నేహితుల దినోత్సవం రోజున రూ.లక్ష నగదు అందించి మానవత్వం చాటుకున్నారు. పూర్వవిద్యార్థులు రఫీ, అశోక్, ఉపేందర్, సంతోష్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



సమ్మెలో పాల్గొన్న పంచాయతీ కార్మికులు

ఎల్లారెడ్డిపేట/తంగళ్లపల్లి: గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను రాష్ట్రప్రభుత్వం పరిష్కరించాలని 32 రోజులుగా నిరవధిక సమ్మెచేస్తున్న కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తూ.. తాత్కాలిక కార్మికులతో పనులు చేయిస్తూ కార్మికులను పట్టించుకోవడం లేదని సీఐటీయూ జిల్లా గౌరవ అధ్యక్షుడు రేసు రాజయ్య అన్నారు. ఎల్లారెడ్డిపేటలో కార్మికుల సమ్మెకు వివిధ పార్టీల నాయకులు ఆదివారం సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా రాజయ్య మాట్లాడుతూ కార్మికులు సమ్మె చేస్తున్న ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. తమకు పోటీగా కార్మికులను పెట్టి పనులు చేయిస్తున్నారని ఆరోపించారు. అసెంబ్లీ సమావేశాల్లో కార్మికులకు నెలకు రూ.9,500 ఇచ్చుడే ఎక్కువని మంత్రి కేటీఆర్ మాట్లాడ్డం సరికాదన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జక్కుల మహేందర్, ప్రధాన కార్యదర్శి, శ్రీనివాస్, నర్సయ్య, లక్ష్మి, శంకర్, రామవ్వ, రాజు, రమేశ్, రాములు, మంజుల, మండల అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్‌గౌడ్, ప్రధానకార్యదర్శి లింగంపల్లి కృష్ణవేణి, గౌరవ అధ్యక్షుడు కోల చంద్రం, ఉపాధ్యక్షుడు రవి, తిరుపతి, దుర్గయ్య, భూమయ్య, కనకవ్వ, భారతమ్మ, ప్రేమలత, అనిల్, రామచంద్రం, రాజు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్, కేటీఆర్ చిత్రపటాలకు క్షీరాభిషేకం



తుర్కపల్లిలో క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు



అంకిరెడ్డిపల్లెలోనాయకుల క్షీరాభిషేకం

తంగళ్లపల్లి/ముస్తాబాద్: రైతులకు రూ.లక్ష రుణమాఫీపై సీఎం కేసీఆర్ కీలక ప్రకటన చేయడంపై బీఆర్‌ఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం అంకిరెడ్డిపల్లెలో సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ముస్తాబాద్ మండలంలోని తుర్కపల్లిలో రైతులు సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడా లేనివిధంగా సంక్షేమ పథకాలు తెలంగాణలో అమలవుతున్నాయని కొనియాడారు.రైతురుణ మాఫీ చేసిన సీఎం కేసీఆర్ ఎంతో గొప్ప దార్శనికుడని, రైతుల సంక్షేమమే ధ్యేయంగా కృషిచేస్తున్నారన్నారు మంత్రి కేటీఆర్‌తో నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. సీఎంకు రైతులు ఎప్పటికి రుణపడి ఉంటారన్నారు. జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మాట్ల మధు, మాజీ ఏఎంసీ చైర్మన్ సింగిరెడ్డి రవీందర్‌రెడ్డి, సర్పంచ్ ముచ్చంతుల కమల, జెడ్పీటీసీ నర్సయ్య, సర్పంచ్ కాశోల్ల పద్మ, కార్యదర్శి శ్రీనివాస్, బాలకృష్ణగౌడ్, రొడ్డ దేవదాస్, చందు, రంజిత్, బాలయ్య, మల్లయ్య, రాజనర్సుపాల్గొన్నారు.

కేటీఆర్‌ను కలిసిన బీఆర్టీయూ నేతలు



సిరిసిల్లటౌన్: మంత్రి కేటీఆర్, ఎమ్మెల్సీ కవితలను బీఆర్టీయూ జిల్లా నేతలు కలిశారు. బీడీ కార్మికులు, టేకేదారులకు సీఎం కేసీఆర్ భృతి కల్పించడంపై హర్షం ప్రకటిస్తూ.. పుష్పగుచ్ఛాలు అందించారు. బీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు వెంగల శ్రీనివాస్, టేకేదారుల సంఘం అధ్యక్షుడు శ్రీరాముల దశరథం, ఉపాధ్యక్షుడు మురళి, భాస్కర్, నాగరాజు ఉన్నారు.

నియామకం

సిరిసిల్లటౌన్: తెలంగాణ అమరుల ఆశయ సాధన జేఏసీ జిల్లా కన్వీనర్‌గా సిరిసిల్లకు చెందిన గర్రిపెల్లి ప్రభాకర్ నియమితులయ్యారు. ఆదివారం జేఏసీ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే కటుకం మృత్యుంజయం ఉత్తర్వులిచ్చారు. జేఏసీలో కీలక బాధ్యతలు స్వీకరించిన ప్రభాకర్‌ను పట్టణ ప్రముఖులు అభినందించారు.